# మనసు నిప్పులా మారిపోతే....

పల్లవి : మనసు నిప్పులా మారిపోతే – ఈ మంట దేమి తప్పు
చేతులార అంటించుకున్నది – గుండె ప్రేమ నిప్పు ..మనసు..
మనసా!..... ఓ పిచ్చి మనసా....!
తెలుసా!..... నీ తప్పు నీకు తెలుసా....!
నీ తప్పు నీకు తెలుసా....!

చరణం: కలలనే కంటిని కల్లలనీ
నా కలలు ఘొల్లుమన్నా
వలపులో ఉంటిని మైకమనీ
నా గుండె మొత్తుకున్నా ..కలలనే..
పరువపు పెదవుల మెరుపులలో నా ఉనికి మరచిపోయా
అరె గంపెడు ఆశల గుండెలను నమ్మించి మోసగించా ..పరువపు..
మనసా!..... ఓ పిచ్చి మనసా....!
తెలుసా!..... నీ తప్పు నీకు తెలుసా....!
నీ తప్పు నీకు తెలుసా....!

చరణం: చెమటనే పచ్చని నోట్లవలే
నా తండ్రి నాకు ఇస్తే
కొలిచిన కోమలి ప్రేమలకై
జలసాల ఖర్చు చేశా ..చెమటనే..
చేతికి అందిన కొడుకునని మాయమ్మ నమ్ముకుంటే
ఒక బొమ్మకు మనసుని ఇచ్చుకుని మనిషిగా చచ్చిపోయా ..చేతికి..
మనసా!..... ఓ పిచ్చి మనసా....!
తెలుసా!..... నీ తప్పు నీకు తెలుసా....!
నీ తప్పు నీకు తెలుసా....!

( ఈ పాట సేకరించబడినది )

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com